

నల్లగొండ

సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

04 ఆదివారం అక్టోబర్ 2026 పేజీలు: 3


## అనుమతులు లేకున్నా పాఠశాలలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేయాలి

**బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



**నల్లగొండ-అక్టోబర్ 3 (సత్య నిష్ఠ):**వేలకు వేల రూపాయలు ఫీజులు దండుకుంటూ ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలలు నడుపుతున్న యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విద్యాశాఖ అధికారులను కోరారు.ఒక స్కూలుకు మాత్రమే అనుమతి తీసుకుని నాలుగైదు బ్రాంచీలు గ్రామర్ టెక్నో ఈ టెక్నో ఒలంపియాడ్ అనే పేరుతో విచ్చలవిడిగా పుట్టగొడుగుల వ్యాపిస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని హైదరాబాద్ లాంటి మహానగరంలో ఇలాంటి మోసాలు ఎక్కువ జరుగుతున్నాయని మండల విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర విడనాడి కఠినంగా వ్యవహరించాలని లింగం గౌడ్ అన్నారు.

## వ్యాసనాలకు బానిసలై బైక్ దొంగతనానికి పాల్పడుతున్న ముఠా అరెస్ట్



**సత్య నిష్ట ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి** విలాసవంతమైన జీవితం, వ్యసనాలకు బానిసై బైక్‌ల దొంగతనాలకు పాల్పడు తున్న ముఠాను గరిడేపల్లి పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల నుంచి సుమారు రూ.3 లక్షల విలువైన తొమ్మిది మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు హుజూర్‌నగర్ సీఐ చలమంద రాజు తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కలకోవ గ్రామానికి చెందిన మండవ శివశంకర్ గత నెల 29న కీతవారిగూడెంలోని తన మామ ఇంటి ముందు పార్క్ చేసిన హెచ్‌ఎఫ్ డీలక్స్ బైక్ (టీఎస్05ఈఏ1171) చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శనివారం ఉదయం ఎస్సై బి.శ్రీకాంత్‌గౌడ్ సిబ్బందితో కల్మల్ చెరువు క్రాస్‌రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, మిర్యాలగూడ వైపు బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు.

## వాయిలసింగవరం గ్రామంలో వరి పొలాలను పరిశీలించిన ఏఈఓ అన్వేష్



**కోదాడ-అక్టోబర్ 3 (సత్యనిష్ట)** అనంత గిరి మండల పరిధిలోని వాయిల సింగవ రం గ్రామంలో త్రిపురవరం క్లస్టర్ ఏఈఓ అన్వేష్ వరి పొలాలను పరిశీలిం చి, రైతులకు తగు సలహాలు, సూచనలు అందించారు. వానాకాలం వరి పంటల లో ఉధృతమయ్యే ఆకు నల్లి నివారణ కు ఎకరాకు ప్రాఫినొఫాస్ 400 ఎంఎల్ లేదా స్పిరోమెసిఫెన్ 200 ఎం ఎల్ లేదా ప్రొపెర్గేట్ 400ఎంఎల్ చొప్పున పిచికా రి చేయాలని మరియు బ్యాక్టీరియా ఎండా కు తెగులు నివారణకు కాఫర్ హైడ్రాక్సైడ్ ఎకరానికి 400 గ్రాములు లేదా ప్లాంటామైసిన్ ఎకరానికి 80 గ్రాములు, సుడి దోమ ఉధృతి కనిపిస్తే వాటి నివారణ కు ఎకరానికి ఎసిపేట్ 300 గ్రాములు లేదా బుప్రోఫెజిన్ 320 ఎంఎల్ చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు. తెగులు లక్షణాలు కనిపించిన వెంటనే నత్రజని ఎరువులు వేయకుండా పొటాష్ ఎరువులు వేయాలని రైతుల కు సూచించారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు, రైతులు కొల్లు సుబ్బారావు ,దేవులపల్లి నరసింహారావు, వీరబోయిన సైదులు, కంటు వెంకటేశ్వర్లు, దాసరి లక్ష్మినర్సు, కంటు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

- **సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారిని సులోచన రాణి**



**కోదాడ-అక్టోబర్ 3 (సత్యనిష్ట)** ఇంటర్ విద్యార్థుల కు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సదుపాయాల ను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని మంచి ఫలితాలు సాధించా లని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యా శాఖ అధికారిని సులోచన రాణి కోరారు. శనివారం నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థుల కు ఈ విద్యా సంవత్సరం సరఫరా చేసిన ఉచిత యూనిఫాం లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ఈ విద్యా సంవత్సరం ఇంటర్ విద్యార్థుల కు ప్రభుత్వం రాత పుస్తకాలు యూనిఫార్మ్స్, షూస్, బెల్ట్, ఐడి కార్డ్ తో పాటు బ్యాగులు పంపిణీ చేస్తుందని త్వరలో బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం అందించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతూ ఇక్కడ ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డి విజయ నాయక్ అధ్యాపకులు డాక్టర్ జాన్ పాషా, కృష్ణ, మహేష్, ఈశ్వర్, నాగరాజు, శ్రీనివాస రావు, డాక్టర్ కోళ్ల శ్రీనివాస్, వెంకటేశ్వర రావు, తేజశ్రీ, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై కోదాడ సబ్‌స్టేషన్ ముట్టడి

- **చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఆందోళన**
- **విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై రైతు ఆగ్రహం**
- **అధికారులను బయటకు వెళ్లకుండా అడ్డుకున్న రైతులు**



**కోదాడ-అక్టోబర్ మూడు (సత్యనిష్ట)** కాలిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సకాలంలో మార్చకపోవడం, నిరంతర విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయంటూ ఆగ్రహించిన రైతులు శనివారం కోదాడ విద్యుత్ సబ్‌స్టేషన్ బైఠాయించి నిరసన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐమండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు ఆధ్వర్యంలో తమ్మర, గణపవరం, ద్వారకుంట, యతిరాజపురం తండా గ్రామాలకు చెందిన రైతులు సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు బయటకు వెళ్లకుండా అడ్డుకుని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు మాట్లాడుతూ విద్యుత్ అధికారులు ఎడాపెడా కోతలు విధిస్తుండటంతో పాటు కాలిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తవి ఇవ్వడానికి నెలల తరబడి తిప్పించుకు ంటున్నారని మండిపడ్డారు. అరకొరగా ఇస్తున్న ట్రాన్స్‌ఫార్మర్లు కూడా నాణ్యత లేకపోవడంతో అమర్చిన కొద్ది రోజులకే కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు పొట్టదశకు వచ్చి చేతికి అందే సమయంలో నీళ్లు లేక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యమైన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే సరఫరా చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాయపూడి కాటమరాజు, బత్తినేని శ్రీను, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, బండ్ల రంగయ్య, శ్రీరామ్ శ్రీను,నన్నే సాహెబ్, ముంద్రా సతీష్, మంగ్య, కాసాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

- నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**కోదాడ - సెప్టెంబర్ 3 (సత్యనిష్ఠ)** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శనివారం మండల కేంద్రం లోని కస్తూరిబా పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం పాఠశాల విద్య కు అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేస్తుందని, విద్యార్థుల కు నాణ్య మైన భోజనం అందించాలని మెస్ ఛార్జీలను పెంచిందన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు ఈ ప్రాంత పాఠశాలల్లో మౌలిక వసతుల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమం లో ఎస్ఓ వెంకట రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మధుకర్‌జి

- గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానం

**చిట్యాల-అక్టోబర్ 3(సత్య నిష్ఠ)** తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నూతనంగా నేడు బాధ్యతలు తీసుకోబోతున్న మధుకర్ జిని బిజెపి చిట్యాల పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో గల ఆర్గానిక్ హోటల్లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగశీ వర్షిత్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరికంటి మొగులయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మైల నరసింహ, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రవరం లింగస్వామి, చిట్యాల బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర నాయకులు మోస శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కూరెళ్ళ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, జయారపు రామకృష్ణ ,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గంజి గోవర్ధన్.

# కోదాడలో 37వ చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం

- దసరా, దీపావళి సందర్భంగా ప్రజలు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- చెన్నై షాపింగ్ మాల్ ప్రోమోషన్‌లో ప్రముఖ నటి రితికా నాయక్ సందడి
- వ్యాపార రంగంలో అంచెలంచెలుగా ఎదగాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు






**కోదాడ - అక్టోబర్ 3, (సత్యనిష్ట)** కోదాడ పట్టణం లో నూతనంగా ఏర్పాటు చేసిన 37వ చెన్నై షాపింగ్ మాల్ ను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యం వ్యాపార రంగం లో మరింత అభివృద్ధి సాధిస్తూ అంచె లంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. దసరా, దీపావళి పండుగలను పురస్కరించు కుని మాల్ లో అందుబాటు లో ఉన్న కుటుంబ సమేతంగా అన్ని రకాల వస్త్రాల షాపింగ్ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా, చెన్నై షాపింగ్ మాల్ ప్రోమోషన్ లో భాగంగా ప్రముఖ నటి రితికా నాయక్ సందడి చేశారు. మిరాయ్ చిత్రం లో కథా నాయికగా నటించిన రితికా నాయక్ మాల్ కు విచ్చేయడం తో అభిమానులు, ప్రేక్షకులు సందడి చేశారు. ఆమె రాక తో ప్రారంభోత్సవ కార్యక్రమం లో ప్రత్యేక ఆకర్షణ నెలకొంది. అనంతరం సేల్స్ కౌంటర్‌ను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించగా, తొలి కొనుగోలు ను కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం చెన్నై షాపింగ్ మాల్ నిర్వాహకులు ఎమ్మెల్యే ను శాలువా తో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, మున్సిపల్ కమిషన4ర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు. యొక్క వేడుక లో గబ్బర్ సింగ్ సినిమా లోని పవన్ కళ్యాణ్ యాక్టింగ్, నందమూరి బాలకృష్ణ యాక్టింగ్, భారీ పొడవు గల మనిషి జోకర్ వేషాలు పట్టణాలు సందడి చేశారు. ప్రజలు ఆనందంగా తిలకించారు నిర్వాహకులు వెంకటరెడ్డి పిసిసి డెలికేట్ సభ్యుడు లక్ష్మీనారాయణ రెడ్డి స్థానిక కౌన్సిలర్ కొల్లాపూర్ రెడ్డి ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు..

# తెలంగాణ బీజేపీ నూతన సంఘటన మంత్రికి ఘన స్వాగతం

- రాష్ట్ర సరిహద్దున స్వాగతం పలికిన జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నూకల మధుకర్
- నూకల మధుకర్‌కు ఘన స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు



**కోదాడ - అక్టోబర్ 3 (సత్యనిష్ట)** తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన సంఘటన మంత్రి గా నియమితులైన నూకల మధుకర్ పదవీ బాధ్యతలు స్వీకరించేందుకు విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా ఆయన కు కోదాడ బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ ద్వారమైన కోదాడ మండలం నల్ల బండ గూడెం గ్రామం వద్ద బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, కోదాడ మండల అధ్యక్షుడు గాదరి పుల్లారావు ల ఆధ్వర్యం లో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఆయన కు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియ జేశారూ అనంతరం నూకల మధుకర్ స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బిజెపి ఇన్చార్జి తూటుపల్లి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొబ్బా భాగ్యరెడ్డి, రుక్మారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస రావు, రాష్ట్ర నాయకులు మన్మథరెడ్డి, టీచర్ సెల్ రాష్ట్ర కో-కన్వీనర్ సాయిరెడ్డి శ్రీనివాస్, తాళ్ల నరేందర్ రెడ్డి, వర్మరెడ్డి, గుణుగంటి పృథ్వి, దండం మురళీధర్ రెడ్డి, నాగేంద్రచారి, భూక్యా సీత, రాష్ట్ర నాయకుడు విద్యా సాగర్, పారేపల్లి మహేష్, గోదేశి లక్ష్మణ్, సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, వెలువలు చిట్టిబాబు, మల్లపోయిన వెంకటేష్ బాబు, యాద రమేష్, అక్కిరాజు యశ్వంత్, పిడతల శంకర్, సత్యరాజు, భూమా శ్రీనివాస్, సాతులూరి హనుమంత రావు, బాధవత్ రమేష్, సింద్రియాల సురేంద్రబాబు, కొదమూరు ప్రవీణ్, రౌతు కళ్యాణ్, ముస్తాన్, వెంకయ్య, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పనిచేసే జర్నలిజం వ్యవస్థ అవసరం

- రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి




**నల్గొండ-అక్టోబర్ 3 (సత్య నిష్ఠ) :** ప్రజల పక్షాన పని చేసే జర్నలిజం వ్యవస్థ అవసరమని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి అన్నారు. జర్నలిస్టులు వృత్తి గౌరవాన్ని నిలబెట్టేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సామాజిక మాధ్యమాలపై నిర్వహించిన ఒకరోజు వర్క్ షాప్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని మెరుగైన జర్నలిజాన్ని ప్రజలకు అందించేందుకు, అలాగే వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా జర్నలిస్టులకు ఉపయోగపడుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే నల్గొండ డివిజన్ పరిధిలోని జర్నలిస్టులకు ఉద్దేశించి ఒక రోజు వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే అక్టోబర్ 12న నాగార్జునసాగర్ లో కూడా నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల జర్నలిస్టులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సామాజిక మాధ్యమాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జర్నలిజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా ప్రభావం చాలా ఎక్కువగా ఉందని, దీన్ని సక్రమంగా వినియోగించుకోవా ల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ పత్రిక స్వేచ్ఛ, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా, విస్తృతార్థాలు, వర్కింగ్ జర్నలిస్ట్, వృత్తి పరమైన జర్నలిస్టులు తెలుసుకోవాల్సిన ప్రధాన చట్టాలు ,తదిత అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఫిజిల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత ప్రతి పౌరుడు జర్నలిస్టులా వ్యవహరిస్తున్నారని, ఇలాంటి పరిస్థితులలో వార్తల్లో ఏది నిజం, ఏది అబద్ధమో ప్రజలకు తెలిసేలా వార్తలందించాలని, ఏ ఐ,సోషల్ మీడియా వాడకాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ఇది జర్నలిస్టులకు ఎంతో అవసరమని అన్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావంతో మంచి తోపాటు, చెడు కూడా సంభవించే అవకాశం ఉందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సద్వినియోగం అయ్యేలా జర్నలిస్టులు కృషి చేయాలని, రిపోర్టర్లు నిరాధార వార్తలు రాయవద్దని కోరారు. ఈ సందర్భంగా ఆర్టిఫిజిల్ ఇంటెలిజెన్స్ పై టైమ్స్ ఆఫ్ ఇండియా ఎడిటర్ ఇన్వెస్టిగేషన్ ఉడుముల సుధాకర్ రెడ్డి, సోషల్ మీడియా పై నరసింహస్వామి లు జర్నలిస్టులకు శిక్షణ ఇచ్చారు. నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, నల్గొండ జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు ,జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ ఓ ఎస్ డి రహమాన్,పి ఆర్ ఓ శైలేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# పీఎం సూర్యఘర్ ముఫ్ట్‌బిజిలి యోజనపై అవగాహన సదస్సు




**నల్లగొండ-అక్టోబర్ 3 (సత్య నిష్ఠ)** నల్గొండ విద్యుత్ ఈఆర్ఓ కార్యాలయంలో శనివారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సేవా సేతు అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్ట్‌బిజిలి యోజనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ, ప్రతి ఇంటిపై సోలార్ పలకలను ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేయడం, దానిని వినియో గించుకునే విధానంపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఈ టి వినోద్ రెడ్డి, డీఈ ఆపరేషన్ విద్యాసాగర్, ఏ డి ఈ వేణుగోపాలాచారి, సమ్మిరెడ్డి,ట్రూజోన్ సోలార్ నల్గొండ జిల్లా డీలర్ చింతపల్లి కృష్ణ మరియు తదితర సౌర విక్రేతలు పాల్గొన్నారు.మారు తున్న కాలా నికి అనుగుణంగా పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో సోలార్ శక్తి ఎంతగానో ఉపయోగపడుతుందని వక్తలు తెలిపారు. ప్రకృతి ప్రసా దించిన సౌరశక్తిని వినియోగించుకోవడం ద్వారా పర్యావరణాన్ని కాపాడు కోవడంతో పాటు భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారవుతామని సూచిం చారు. ఈ పథకం ద్వారా సోలార్ను ఇళ్లపై ఏర్పాటు చేసుకునే వారికి ప్ర భుత్వం రూ. 78,000 వరకు సబ్సిడీ అందజేస్తుందని, మిగిలిన మొత్తా ని కి ఎస్బీఐ బ్యాంకు ద్వారా 5.75 శాతం వడ్డీతో 80 శాతం వరకు రుణా లు మంజూరు చేస్తారని అధికారులు వెల్లడించారు. ఒకసారి చిన్న పెట్టు బడితో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే దాదాపు 25 సంవ త్సరాల పాటు కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని వారు పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పథకంపై ప్రజల్లో మరింత అవగా హన కల్పించేందుకు శని, ఆది వారాల్లో కూడా విద్యుత్ శాఖ (టీజీ ఎస్పీడీసీఎల్), రెడ్కో నల్గొండ శాఖ, ఎస్బీఐ బ్యాంకు, సోలార్ వెండర్ల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్ర మాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని సోలార్ ఉపయోగాలు, బ్యాంకు రుణాల పూర్తి వివరాలు తెలు సుకో వాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అటకెక్కించింది

- రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలను ప్రభుత్వం మోసం చేసింది
- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**నల్లగొండ దేవరకొండ / అక్టోబర్ 3( సత్యనిష్ఠ):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా అటకెక్కించిందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు.శనివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో డిండి మండలం నగరదుబ్బ తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని, నేడు అనేక ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్ కోతలు, ట్రిప్పులు, తక్కువ వోల్టేజ్ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీల సాధన కోసం అలుపెరగని పోరాటం కొనసాగిస్తామని రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనుగోటి రవీందర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## మాధవిని కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె నరసింహ



**నల్లగొండ-అక్టోబర్ 3( సత్య నిష్ఠ ):** వివో ఏను కులం పేరుతో దూషించి దాడి చేసిన మాజీ సర్పంచ్ భర్త కోప్పల అమర్నాథ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించా లని గాదె నరసింహ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పి కె మల్లేపల్లి లో ఐకెపి వివోఏగా పనిచేస్తున్న గనిపెల్లి మాధవిని గ్రామ సభలో ప్రజలందరి సమక్షంలో కులం పేరుతో దూషించి దాడి చేసిన మాజీ సర్పంచ్ భర్త కోప్పల అమర్నాథ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా సంఘ బంధం రుణాలు తీసుకొని కట్టమని అడిగినందుకు ఆమెను కొంతమంది వేధింపులకు గురి చేస్తున్నా రని అన్నారు. గత కొంతకాలంగా వివో ఏను టార్గెట్‌గా చేసుకొని అన్యాయంగా అధికారులకు కంప్లైంట్ చేయడం ఆమె పేరు ఆన్లైన్లో నుంచి తొలగించడం జరిగిందని దానిపై కోర్టు తీర్పు వచ్చిన నియమాకం చేయకుండా గ్రామ సభలో న్యాయం చేయాలని మాట్లాడుతున్న వివో ఏ గనిపల్లి మాధవి దాడి చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఇప్పటికైనా మాధవికి న్యాయం చేయాలని దళితుల ల మీద జరుగుతున్న దాడులు వేధింపులు అరికట్టాలని లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.